## ఓటు హక్కును వినియోగించుకోవాలి



మునగనూర్‌లో ప్రచారం చేస్తున్న కమిషనర్ శ్రీకాంత్

తుర్కయంజాల్, నవంబర్ 15: పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూర్‌లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటుతో మన భవిష్యత్‌ను నిర్ణయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 15 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శాసనసభ అభ్యర్థులుగా పోటీచేస్తున్న వారు బుధవారం ఏడుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన దండెం రాంరెడ్డి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఇబ్రహీంపట్నం డబ్బికార్ శ్రీనివాస్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. చిక్కుడు గుండాలు స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ వేసి ఉపసంహరించుకుని బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. ఇబ్రహీంపట్నం బరిలో 28మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## ముచ్చర్లలో మహిళ దారుణ హత్య

యాచారం, నవంబర్15: ఓ మహిళను పెట్రోల్ పోసి నిప్పంటించి గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. సీఐ రామాంజనేయులు కథనం ప్రకారం.. మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన మంథని యాదమ్మ(38) తుర్కయాంజాల్‌లోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నది. తన భర్త కృష్ణ గతంలో విద్యుత్ శాఖలో ఉద్యోగం నిర్వహిస్తున్న క్రమంలో విద్యుదాఘాతంతో మృతి చెందాడు. అతడి స్థానంలో విద్యుత్ శాఖలో ప్రభుత్వం యాదమ్మకు ఉద్యోగం కల్పించింది. ఆమెకు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. మంగళవారం ఉదయం విధులు అయిపోయిన తరువాత ఇంటికి వస్తూ ఆమె అదృశ్యమైంది. అంతకు ముందు కూతురు అర్చనతో కుటుంబ విషయాలను చర్చించింది. యాదమ్మ సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కూతురు తల్లికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. తల్లి కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. మంచాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బుధవారం తెల్లవారు జామున కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ శివారులో ఆమె శవమై తేలింది. విషయం తెలుసుకున్న సీఐ రామాంజనేయులు తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గుర్తు తెలియని దుండగులు యాదమ్మను హత్య చేసి అనంతరం పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Sri.Katravth Kumar, S/o. Katravath Lakku, Aged 30 years, Occ: Employee, R/o. Block No.198, JNNURM Colony, Kurmalguda (v), Balapur (M), R.R.District (Aadhar No.8544 3951 0504) was custody of the Original Documents in respect of Land bearing Plot No.219 West Part, admeasuring 100 Sq.yards, in Sy.No.80/11, situated at KURMALGUDA (v), Balapur (M), R.R.District (which stands jointly on the name of my client and his wife Smt. Katravath Sunitha) and on 05-11-2023 when he is going to Nadergul which is within the limits of P.S. Adibatla, I lost the link document i.e., Original Registered Rectification Deed bearing document No.20876/2019 Dated 21-12-2019 had lost from the Plastic Cover Bag and to that effect my client also taking steps to lodge complaint before police officials through mee-seva.
If any person or person(s) who came across the custody of the above said Original Registered Rectification Deed bearing document No. 20876/2019 Dt. 21-12-2019 be pleased to hand-over to the undersigned or to my client.

**Sd/- (D.Sriram Pandit),** Advocate
# 302, 3rd Floor, NSR Residency,
Pochammabagh, Saroornagar,
Hyderabad
Ph.No.94405 37565

# ప్రగతికే పట్టం కట్టండి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- ప్రచారానికి గ్రామాల్లో బ్రహ్మరథం
- పల్లెల్లో ముమ్మరంగా ప్రచారం



ఇబ్రహీంపట్నం రూరల్ :ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 15 : నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి ప్రగతికే పట్టం కట్టాలని, ప్రలోభాలకు లొంగవద్దని బీఆర్‌ఎస్ ఇబ్రహీంపట్నం అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్, కప్పాడు, తుర్కగూడ, చర్లపటేల్‌గూడ, కర్ణంగూడ, పోచారం, ఉప్పరిగూడ, ఎలిమినేడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే స్వగ్రామం ఎలిమినేడు గ్రామానికి సాయంత్రం ప్రచారం చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో ఏ గ్రామానికి వెళ్లినా రోడ్లపై మురుగు, మట్టిరోడ్లు, పెంటకుప్పలు దర్శనమిస్తుండేవని గుర్తు చేశారు. తాగటానికి సరిగ్గా నీరు కూడా దొరికేది కాదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతున్నదని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నుంచి ఎలిమినేడు, పోచారం గ్రామాల మీదుగా బొంగుళూరు సాగర్ రహదారి వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావటంతో రవాణా సౌకర్యం మరింత సులభంగా మారిందన్నారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న బీఆర్‌ఎస్‌కు మరోసారి పట్టంకడితే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్‌ఎస్‌తోనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి బీఆర్‌ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లు, పటాకుల శబ్దాలతో ఘనస్వాగతం పలికి గ్రామాల నుంచి మంచి మెజార్టీ అందిస్తామని నాయకులు, కార్యకర్తలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఏనుగు భరత్‌రెడ్డి, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, సర్పంచ్‌లు సామల హంసమ్మ, కత్తుల పవిత్ర, కంబాలపల్లి గీత, అశోక్‌రెడ్డి, యాదగిరి, ఎంపీటీసీ నాగమణి, ఉపసర్పంచ్‌లు మునీర్, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు యాదగిరి, జలందర్‌గౌడ్, సురేశ్, హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.



తుర్కయంజాల్ :ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పెద్దఅంబర్‌పేట : తట్టిఅన్నారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### గులాబీ జెండా ఎగరడం ఖాయం

తుర్కయంజాల్ : ఇబ్రహీంపట్నం గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కందాడి సురేందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం చేశారు. నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**యాచారం :** మండలంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వాడవాడలా తిరుగుతూ బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి మరో 60ఏండ్లు వెనకకు పోతుందని ప్రజలకు వివరించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జంగమ్మ, ఎంపీటీసీ సుమతమ్మ, సర్పంచ్ నర్సిరెడ్డి, నాయకులు శ్రీనువాస్, వెంకటేశ్, రమేశ్ తదితరులున్నారు.

### మరోసారి గెలిపిద్దాం.. ప్రగతి సాధిద్దాం

పెద్దఅంబర్‌పేట : మరింత ప్రగతి కోసం మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దేవిడి విజయ్‌భాస్కర్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని 16, 18 వార్డుల్లో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మ్యానిఫెస్టో గురించి వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో అభివృద్ధి చేసిన ఘనత కిషన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పరశురాంనాయక్, మాజీ సర్పంచ్ రావుల గోపాల్‌గౌడ్, పార్టీ నాయకులు జాల సూరయ్య, సుక్క భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### మంచిరెడ్డికి మద్దతుగా కోడలు ప్రచారం

మంచాల : ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంచిరెడ్డిని మరోసారి ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోడలు మౌనిక అన్నారు. మండల పరిధిలోని మంచాల, తాళ్లపల్లిగూడ, చిత్తాపూర్ గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలిపిన బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, ఎంపీటీసీలు సుకన్య, నర్సింగ్ అనిత, సీనియర్ నాయకులు మంకు ఇందిర తదితరులు పాల్గొన్నారు.



యాచారం: కొత్తపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ జంగమ్మ తదితరులు



మంచాల : తాళ్లపల్లిగూడ ప్రచారంలో పాల్గొన్న మంచిరెడ్డి కోడలు మౌనిక